31వ వసంతంలోకి


చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం,నవంబర్ 05 , 2026 పేజీలు : 8

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకంతో ఆర్థిక భరోసా

రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 04: పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి,షాధిముభారక్ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు55లక్షల పైచిలుకు విలువగల కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్ తోపాటు సీఎం సహాయనిది చెక్కులను మంత్రి అడ్లూరి చేతుల మీదు గా పంపిణి చేశారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 52 మంది-మిగతా 2లో

పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరాను వెంటనే పూర్తి చేయాలి

- రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి 2,564 అక్ల సీఎంఆర్ డెలివరీ పెండింగ్
- నవంబర్ 29లోగా పెండింగ్ బియ్యం సరఫరా పూర్తి చేసేందుకు మిల్లుల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- పెండింగ్ బియ్యం సరఫరాలో సమస్యలుంటే అధికారుల సహకారం తీసుకోవాలి
- నవంబర్ 30 నాటికి సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తాం.
- జగిత్యాల కలెక్టర్ బి. సత్య ప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4: రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) బియ్యం సరఫరాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా పెండిం గ్‌లో ఉన్న అక్ల వివరాలు, బియ్యం సర ఫరా పురోగతి, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఇంకా 2,564 ఏసికేల సీఎంఆర్ డెలివరీ పెం డింగ్‌లో ఉందని తెలిపారు. పెండింగ్ బియ్యం సరఫరాకు ప్రభుత్వం నవంబర్ 29, 2026 వరకు గడువు పొడిగించిం దని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న 24 రోజుల వ్యవధిలో పెండింగ్ బియ్యం సరఫరా పూర్తి చేసేలా ప్రతి మిల్లు తమ కు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకో వాలని సూచించారు.

మిల్లుల వారీగా రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకోవాలి..

30 ఏసికే ల కంటే తక్కువ పెండింగ్ ఉన్న 20 మిల్లుల్లో పెద్దగా సమస్యలు లేవని, ఆయా మిల్లులు రోజుకు కనీసం ఒక ఏసికే చొప్పున బియ్యం సరఫరా చేసినా పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆయా మిల్లులు ఎలాంటి జాప్యం చేయకుండా రోజువారీ సరఫరా చేపట్టి పెండింగ్‌ను పూర్తిగా క్లియర్ చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా 30 ఏసికే లకు పైగా పెండింగ్ ఉన్న మిల్లులు రోజుకు కనీసం 2 నుంచి 3 ఏసికే చొప్పున బియ్యం సరఫరా చేసేందుకు ప్రయత్నించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆ స్థాయిలో సరఫరా చేయడం కొంత కష్టంగా ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సరఫరా వేగాన్ని పెంచాలని స్పష్టం చేశారు.

పెండింగ్ బకాయిల పరిష్కారానికి సహకారం

దిచ్‌పల్లి పరిధిలోని 12 మిల్లులతో పాటు ఇతర మిల్లులకు పెండింగ్ బియ్యం సరఫరా, సంబంధిత బకాయిల క్లియరెన్స్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మిల్లుల సమస్యలను పరిశీలించి, పెండింగ్ బకాయిల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రతి రైస్ మిల్లర్ సీఎంఆర్ బియ్యం సరఫరాను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని, గడువులోగా పెండింగ్ మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గడువు తర్వాత డిఫాల్ట్ మిల్లులుగా పరిగణన...

నిర్దేశించిన గడువును ప్రతి మిల్లర్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 29, 2026లోగా పెండింగ్ సీఎంఆర్ బియ్యం సరఫరా పూర్తి చేయాలని, నవంబర్ 30 నాటికి కూడా బియ్యం సరఫరా చేయని మిల్లులను డిఫాల్ట్ మిల్లులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. గడువు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని మిల్లర్లు తమ పెండింగ్ బియ్యం సరఫరా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, డిఎస్పో జితేందర్ రెడ్డి, డిఏం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే

డిగ్రీ కళాశాల మంజూరు

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 : నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేసిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి మండలానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని స్థలాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ధర్మపురి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. కళాశాల ఏర్పాటు ద్వారా స్థానిక పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుందని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పరిశీలించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ

బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

-అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి
-కలెక్టర్ గరిమ అగ్రవాల్
ఐడీఓసీలో జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బిగితేతో సమావేశం



చురకలు ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, నవంబర్ -04 : ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చే కూర్చాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఇటీవల నియామక మైన నూతన కమిటీ సభ్యులను సన్మా నించారు. ఇంచార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ట్రైబల్ వెల్ఫేర్, మత్స్య, పరిశ్రమల శాఖ అధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న పథకాలు, అభి వృద్ధి పనులపై వివరించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతోపాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు బాధితులకు న్యాయం చేసేందుకు చర్య లు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా, అలాగే వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా -మిగతా 2లో

దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంలో జగిత్యాల వాసులు



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రతో నిర్మిస్తున్న సినిమాలో జగిత్యాల వాసులు సహ నిర్మాతలుగా చేరారు. చిత్ర దర్శకుడు ఎం.సేనాపతి మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రను ఈ చిత్రం ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తామని, కేవలం రూ.10 వేలతో 33 జిల్లాల నుంచి సహ నిర్మాతలను తీసుకున్నామని తెలిపారు.జగిత్యాల జిల్లా నిర్మాణ కమిటీ చైర్మన్ మానాల కిషన్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు అందరూ ముందుకు రావాలని కోరారు. జిల్లా నుంచి సహ నిర్మాతలుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, హరి అశోక్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్,రిటైర్డ్ తహసీల్దార్ పుప్పాల హనుమంతరెడ్డి,బొల్లం విజయ్,తుల రాజేందర్, కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, వొల్లెం మల్లేశం, బల్కం మల్లేష్ యాదవ్, మరిపెల్లి నారాయణ, సింగం భాస్కర్, సింగం పద్మ, ఆడెపు జానయ్య, పుల్ల మల్లయ్య, దయ్యాల మల్లారెడ్డి, ఎండీ యాకూబ్, జవ్వాజీ శంకర్, భారతపు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్‌కు సన్మానం



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, నవంబర్ (04) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్లు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మెట్‌పల్లి ఎల్ఐసీ కార్యాలయానికి నూతనంగా నియమితులైన బ్రాంచ్ మేనేజర్ ఐ. రామ్ కిషన్‌కు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏజెంట్ లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఏజెంట్లతో పాటు పాలసీదారులతో బ్రాంచ్ మేనేజర్ మంచి సత్సంబంధాలు కొనసాగించాలని కోరారు. ఏజెంట్ల వ్యాపార అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ, పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఏజెంట్లు, అధికారులు, పాలసీదారులు ఒకరికొకరు అనుబంధంగా ఉంటూ ఎల్ఐసీ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని, దేశంలో ఎప్పటికీ ఎల్ఐసీ సంస్థ నంబర్ వన్ స్థానంలో కొనసాగేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్లు దేశెట్టి జీవన్,బొడిగ నారాయణ గౌడ్,సోమ గంగారెడ్డి,కమటం భరత్, గోకల నర్సయ్య, రాజేందర్,ఉడుత రమేష్,సదుల చిన్నయ్య,మేకల తుకారం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొలుసు అపహరణ కేసులో ముగ్గురి అరెస్టు

-చోరీ సొత్తు, బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం



చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 4 : మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు అపహరించిన ముగ్గురు నిందితులను కొడిమ్యాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నవంబర్ 3న సూరంపేట శివారులో గంగారం తండాకు చెందిన అజ్మీర దూరి (50)మెడలోని రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును బైక్‌పై వచ్చిన ముగ్గురు లాక్కెళ్లారు.దర్యాప్తులో భాగంగా నవంబర్ 4న నిందితులను అదుపులోకి తీసుకుని బంగారు పుస్తెలతాడు,చోరీకి ఉపయోగించిన బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో కోరుట్లకు చెందిన గణేష్‌తో పాటు ఇద్దరు మైనర్లు ఉన్నట్లు సీఐ రాజ్‌కుమార్ వెల్లడించారు.

బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

మొదటి పేజీ తరువాయి....
చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద ఇప్పటి వరకు రూ. 1, 81,57,500 పరిహారం అందించామని వెల్లడించారు. ప్రతి నెలా చివరి రోజున అన్ని మండలాల్లో ఆయా శాఖల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాలు, ఉపకార వేతనం, విదేశీ విద్యా, వివిధ ప్రభుత్వ సబ్సిడీ, ఉపాధి కల్పన పథకాలలపై సభ్యులు అవగాహన కల్పించాలని సూచించారు. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితె మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.నరేష్ నాయక్, బీపేట రాజు, భూక్య రమేష్, బడుగు లింగయ్య, జోగు రవీందర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట లహరి, వీర రమణయ్య, చింతోజు భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లా విద్యాశాఖలో

నలుగురు ఉద్యోగులకు పదోన్నతులు

-టీఎన్జీవోస్ నాయకుల ప్రత్యేక చొరవతో జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు..
-నాయకులకు ఘన సన్మానం



చురకలు ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 04 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న టీఎన్జీవోస్ కేంద్ర సంఘం నాయకుల ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖలో ఆఫీస్ సబార్డినేట్ క్యాడర్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో పదోన్నతులు లభించాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య ఉత్తర్వులు జారీ చేశారు.టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ ముజీబ్, టీఎన్జీవోస్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్ చేసిన ప్రత్యేక కృషితో మొత్తం నలుగురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు.పదోన్నతులు పొందిన వారిలో అస్రా అజీజ్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించి జీజీహెచ్ఎస్ మైసారంలో, సుజాతకు ఎంజీఎం హెచ్ఎస్ నాంపల్లిలో, అజీజ్ ఉర్ రెహమాన్‌కు జీహెచ్ఎస్ చాదర్‌ఘాట్‌లో పోస్టింగ్‌లు కేటాయించారు. అదేవిధంగా పోస్టు విలీనానికి సంబంధించి మనిశేఖర్‌ను జూనియర్ అసిస్టెంట్‌గా నియమించి జీజీహెచ్ఎస్ అంబర్‌పేటలో పోస్టింగ్ ఇచ్చారు.ఈ పదోన్నతుల ప్రక్రియకు సంబంధించిన ఫైల్‌ను సమర్థవంతంగా ప్రాసెస్ చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ జి. రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్లు ఖాజా షోయబ్ అహ్మద్, ఫయాజ్, జంప్ శ్రీనివాస్‌లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పదోన్నతుల కల్పనలో విశేష కృషి చేసిన టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ ముజీబ్‌లను కె.ఆర్. రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులు శాలువాలు కప్పి, భారీ పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ముజ్జాయిద్, పబ్లిక్ సెక్రటరీలు ఫిరోజ్ అహ్మద్, అరుణజ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్, కల్చరల్ సెక్రటరీ అఖీల్, ఈసీ సభ్యులు ప్రియదేవ్ ఠాకూర్, యోగి, టీఎన్జీవోస్ యూనియన్ ఐటీఐ యూనిట్ ప్రెసిడెంట్ సత్యనారాయణతో పాటు కుమారి లావణ్య, భాగ్యలక్ష్మి, సుజాత, వెంకటేష్, సాగర్, సూర్యప్రకాశ్, సతీష్, సుమన్, మీర్జా, కుమారి గౌసియా, మురళి, మధు, నవీన్, రాజమున్నస్వామి, అస్రా అజీజ్, అజీజ్, మనిశేఖర్, పరమేశ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి

పథకంతో ఆర్థిక భరోసా

మొదటి పేజీ తరువాయి... లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేశారు.ప్రజా సంక్షేమమేలక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు.అనంతరం ఎండపల్లి మండలంలోని 36 మంది కళ్యాణలక్ష్మి,36 లక్షల పైచిలుకు,57మంది సీఎం సహాయనిధిలబ్ధిదారులకు 17 లక్షల విలువచేసే చెక్కు లను మంత్రి అడ్లూరి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉన్నత విద్యను

మొదటి పేజీ తరువాయి... పనులకు అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘబట్ల దినేష్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, చిలుము లక్ష్మణ్, మ ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు చిపిరిశెట్టి రాకేష్,ఓజ్జల లక్ష్మణ్, సంగి ఆనంద్, అయ్యోరి వేణు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు వేముగంటి శ్యాంప్రసాదరావు మృతి



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 4 : కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు వేముగంటి శ్యాంప్రసాదరావు (86) మంగళవారం ఉదయం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. పర్వేద గ్రామానికి చెందిన శ్యాంప్రసాదరావు నిజాం వ్యతిరేక పోరాటం చేయడంతో పాటు, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయనకు కుమారుడు వి. మధుకర్ రావు, కుమార్తె రమణి ఉన్నారు. ఆయన అల్లుడు హుజూరాబాద్‌లో ప్రముఖ న్యాయవాది దివంగత ఎల్.వి. రమణారావు. ఆయన రమణిని వివాహం చేసుకున్నారు. శ్యాం ప్రసాదరావు మనుమడు, ఎల్.వి. రమణారావు కుమారుడు ఎల్.వి. అర్జున్ హుజూరాబాద్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. శ్యాం మృతి చెందిన సందర్భంగా ఆయన మనవడుబిఅర్జున్‌ను పలువురు ప్రముఖులు ఫోన్లో పరామర్శించారు. మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు సరోజినీ దేవి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, విశ్రాంత ఇంటలిజెన్స్ ఐజి వి. నవీన్ చంద్, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, బండ శ్రీనివాస్, పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే



చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 4 : జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన మండల దేవయ్య మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు.బుధవారం జగిత్యాల క్యాంపు కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు. ఎల్ఓసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



చురకలు ప్రతినిధి,జగిత్యాల,నవంబర్ 4 : పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల నియోజకవర్గంలోని 11మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.6లక్షల 70 వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, సర్పంచులు ప్రసాద్, ఆకుల మల్లేశం, నీరటి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 4 : రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి మరియు తొంబారావుపేట్ గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిని,సర్వే నిర్వహిస్తున్న విధానాన్ని, భూ రికార్డుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.రైతులు,భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను చేపట్టాలని, భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు.సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రీ సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి,మేడిపల్లి మండల తహసీల్దార్,అధికారులు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి

-టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం



చురకలు విలేఖరి,జగిత్యాల, నవంబర్, 04 : ఈరోజు జగిత్యాల జిల్లా టీఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పిఆర్సి 2023 వెంటనే అమలు చేయాలని,సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సమర్థవంతంగా అమలు చేయుట, పెండింగ్ బిల్లులు ప్రతి నెల విధిగా రెండు వేల కోట్లు విడుదల, ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంకా అమలు కాని మిగిలిన డిమాండ్లను వెంటనే పరిష్కరించుట మరియు వివిధ శాఖలలో పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2023 పీఆర్సీ అమలు,సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించుటకు, పెండింగ్ బిల్లుల విడుదల కొరకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల సారథ్యంలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎండి.మహమూద్,కోశాధికారి సాహెద్ బాబు,ఉపాధ్యక్షులు రవిచంద్ర, రవీందర్,సంయుక్త కార్యదర్శులు రవి కుమార్,రాములు,రాజేశం,సుగుణాకర్, పి.హరి ప్రసాద్,శ్రీనివాస్,మమత, శైలజ,శ్రావణి,విజయలక్ష్మి,మెట్పల్లి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ స్వామి,హరి ప్రసాద్,మోహన్, మాల్యాల యూనిట్ అధ్యక్షులు ఉమాపతి, కోరుట్ల యూనిట్ అధ్యక్షులు కుమారస్వామి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి



చురకలు విలేకరి,మెట్ పల్లి రూరల్,నవంబర్ 4 : మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని మండల వ్యవసాయాధికారి దీపికా అన్నారు. బుధవారం మండలంలోని ఆత్మకూరు గ్రామంలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నకల్పించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఎల్నినో పరిస్థితులు దృష్టిలో ఉంచుకోవాలని వ్యవసాయ భూముల పరిరక్షణ, భూసార సంరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.నీటి లభ్యతను బట్టి వరి సాగును పరిమితం చేసి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు.అలాగే భూమి స్వభావం, నీటి వసతులు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆయిల్పామ్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని రైతులకు సూచించారు.భవిష్యత్తులో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలంటే ప్రకృతి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారాం,ఏఈఓలు శేఖర్, నరేష్,పంచాయతీ కార్యదర్శి మహేష్,వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరిని కలిసిన బార్ అసోసియేషన్



చురకలు విలేకరి, ధర్మపురి,నవంబర్ 4 : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మపురికి అదనపు కోర్ట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు ప్రభుత్వ భవనం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీకాంత్ సీనియర్ న్యాయవాదులు రౌతు రాజేష్, అలుక వినోద్ కుమార్, న్యాయవదులు కస్తూరి శరత్ కుమార్, చిలువేరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరిని మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 4 : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య ,తన్నీరు శ్రీనివాస్ లు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను మర్యాద పూర్వకంగా కలిశారు.బుధవారం జగిత్యాల జిల్లాకు వెళ్ళిన ఫెడరేషన్ నాయకులు అక్కడే జిల్లా పర్యటనలో ఉన్న మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు.మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోశాధికారి కొండా సంజీవ కుమార్ తదితరులున్నారు.

బాలికల సాధికారతపై అవగాహన..కెరీర్కు దిశానిర్దేశం



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం,నవంబర్ (04) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలోని ప్రధానమంత్రి పాఠశాల పథకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారత, కౌమారదశ భద్రతపై విద్యార్థినులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు, కెరీర్ మార్గదర్శక కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎం. రాజన్న అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ బండారి మధు, ఎంపీడీవో గణేష్, తహసీల్దార్ వరప్రసాద్, సర్పంచ్ గోపి పాల్గొన్నారు.ప్రముఖ వక్తలు డాక్టర్ బుర్ర మధుసూధన్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్ ఆచార్య, డాక్టర్ నాగేశ్వర్ గాలిపల్లి విద్యార్థినులకు ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలు, బాలికల హక్కులు, వ్యక్తిగత భద్రత, అంతర్జాల వినియోగంలో జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదిగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 4 : చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్‌పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏలేటి మహేష్ రెడ్డి టీం అధ్వర్యంలో టీ-షర్టులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ దామోదర్ రెడ్డి,ఎంపీడీవో శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు ఎలేటి మహేష్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్ రెడ్డి,నాయకులు కాటిపేల్లి ఆదిరెడ్డి,పన్నాల శేఖర్ రెడ్డి, వినోద్ రెడ్డి,తిట్ల రాజేష్,రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్‌ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, కార్యదర్శి కీర్తి దివ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగృకత దివస్



చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 4 : సైబర్ జాగృకత దివస్‌లో భాగంగా నవంబర్ నెల మొదటి బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, యువర్ మనీ, యువర్ క్లిక్, యువర్ ఛాయిస్ ప్రధాన ఇతివృత్తంతో, పాజ్ ది పేమెంట్ – వెరిఫై ది పర్సన్ సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. డిజిటల్ చెల్లింపులు, ఆన్ లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, ఓటీపీ, పిన్, సీవీవీ, పాస్ వర్డ్, యూపీఐ పిన్ వంటి రహస్య సమాచారం ఎవరికీ చెప్పవద్దని, బ్యాంక్ అధికారులు, పోలీసుల పేరుతో ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ కు లేదా సైబర్ క్రైమ్. జీఓవి.ఇన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు బీఆర్ఎస్ సర్పంచుల సంఘీభావం



చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 4 : ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.కలెక్టరేట్ ఎదుట ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు నిర్వహించిన ధర్నాకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచన మేరకు బీఆర్ఎస్ సర్పంచులు హాజరై మద్దతు తెలిపారు. సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, వేతన సవరణలు, వార్షిక ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు, ఆరోగ్య, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కన్నాపూర్, వెల్దుర్తి, ధారూర్, తిప్పనపేట్, సోమనపల్లి, నర్సింగాపూర్, హస్నాబాద్, లక్ష్మీపూర్, కండ్లపల్లి, కోనాపూర్, కుమ్మరిపల్లి గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు...

పేదలకు అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

-నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
రూ.175 కోట్ల నిధులు..
-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 : పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని సుమారు రూ.45 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టినప్పటికీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం నిలిచిపోతుందని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, ప్రభుత్వం ఎక్కడా ఈ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలకు బీఆర్ఎస్ పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటివరకు 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.175 కోట్ల నిధులను లబ్ధిదారులకు అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేశ్, వివిధ గ్రామాల సర్పంచ్ రందేని మోగిలి,దాసరి పురుషోత్తం, పందిరి అశోక్, ఉప సర్పంచ్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (04) : ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, ఖరీఫ్ సీజన్‌లో తక్కువ వర్షపాతం, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని,వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని తహసీల్దార్ వరప్రసాద్ సూచించారు. రైతులు వ్యవసాయశాఖ అధికారులు సూచించిన పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం రైతు వేదికలో నిర్వహించిన ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం వ్యవసాయ శాఖ అదికారి రాజ్ కుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికలో ముందుచూపుతో వ్యవహరించాలన్నారు. సాగునీటి కొరత కారణంగా పంటలు నష్టపోయే పరిస్థితులు రాకుండా ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన సందేహాలు, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని,మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కంది, పెసర, మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న, నువ్వులు, కుసుమ వంటి ఆరుతడి పంటలతో పాటు తక్కువ పంటకాలం కలిగిన కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయాలని సూచించారు. వీటి సాగుతో నీటి వినియోగం, పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. ఇరిగేషన్ ఏఈ చేతన్ మాట్లాడుతూ చెరువుల్లో ప్రస్తుతం ఉన్న నీటి మట్టాలను వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాల రీఛార్జ్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉన్నందున చెరువుల నుంచి సాగునీటిని విడుదల చేయడం లేదని, అందుబాటు లో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు చేతన్, కవిత, సర్పంచ్ బద్దం గోపి, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


- ఇబ్రహింపట్నం ఎంపీడీవో సీహెచ్ గణేష్



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం: నవంబర్ (04) : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహింపట్నం ఎంపీడీవో సీహెచ్ గణేష్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మార్కెట్ యార్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ గణేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు కల్పించి,రైతులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సర్పంచ్ బద్దం గోపి, సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్, సహకార అడాప్షన్ అధికారి ఎండీ నిజాముద్దీన్, మార్కెట్ కార్యదర్శి సురేందర్, సింగిల్ విండో కార్యలయం సీఈవో మంత్రి సతీష్ కుమార్, ఏఈఓ వినోద్, సింగిల్ విండో డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ క్లబ్ ఎన్నికలపై అందరి దృష్టి

-భారీగా నామినేషన్లు
-హోరాహోరీ పోటీ



(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)

హుజురాబాద్ క్లబ్ ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి.ఈ క్లబ్ కు గౌరవ అధ్యక్షునిగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు ఉన్నారు. గత 50 ఏళ్ల నుండి క్లబ్ ఉన్నప్పటికీ..పదేళ్ల క్రితం దీన్ని పునరుద్ధరించారు.క్లబ్‌లో 250 మందికి పైగా సభ్యులు ఉన్నారు.క్లబ్‌కు అధ్యక్షునిగా ఆర్డీవో వ్యవహరిస్తుండగా ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులు ఎన్నుకుంటారు.ఇప్పటివరకు క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూ వచ్చాయి. కానీ ఈసారి చాలామంది పదవులు ఆశిస్తున్నారు.ఏకగ్రీవానికి ప్రయత్నించినప్పటికీ సాధ్యం కావడంలేదని తెలుస్తోంది.దీంతో ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు.

భారీగా నామినేషన్లు

హుజురాబాద్ ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు నామినేషన్ ఉపాధ్యక్షులు పదవికి ఏడుగురు సంయుక్త కార్యదర్శి పదవికి ఐదుగురు కోశాధికారి పదవికి ముగ్గురు అలాగే కార్యవర్గ సభ్యులుగా 26 మంది నామినేషన్లు వేశారు. దీంతో ఎన్నిక అనివార్యంగా కనిపిస్తోంది.ఇప్పటివరకు పలువురు పదవులు నిర్వహించగా ప్రస్తుతం కొత్తవారిని ఎన్నుకోవాలని ఆలోచనతో చాలామంది ఉన్నట్లు తెలుస్తోంది.అయితే పదవులు ఆశిస్తున్న వారు తమ అనుచరులతో ఇప్పటికే మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావును కలిసి మద్దతు కోరారు. అయినప్పటికీ ఆయన తటస్థంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శి పదవిని కట్కూరి మల్లారెడ్డి ఆశిస్తున్నారు.ఆయనకు మెజారిటీ సభ్యులు మద్దతునిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.నాగార్జున టెట్రా పాఠశాలల డైరెక్టర్ ముచ్చ నారాయణరెడ్డి కూడా ప్రధాన కార్యదర్శి పదవిని ఆశిస్తున్నారు.ఉపాధ్యక్ష పదవిని మేకల రాజిరెడ్డి,నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్‌రావు,కంకణాల విజయ రెడ్డి తో పాటు పలువురు ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈనెల 15వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.ఈ లోపు గురువారం నామినేషన్ల పరిశీలన అనంతరం శుక్రవారం శుక్రవారం కొందరు ఉపసంహరించుకునే అవకాశం కూడా ఉంది. దీంతో అసలు రంగంలో ఉండేవారు ఎంతమంది అనేది స్పష్టంగా తెలుస్తుంది. ఇప్పటికే సమీకరణలు జోరందుకున్నాయి. ఎవరు ఎటువైపు మద్దతునిస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. హుజరాబాద్ లో గత వారం రోజులుగా క్లబ్ రాజకీయం వేడెక్కడంతో ఎక్కడ చూసినా ఎన్నికల చేర్చనే జరుగుతోంది.

ప్రజలకు వేగవంతమైన సేవలందించడంలో మీసేవ కీలకం

-ఘనంగా మీసేవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, నవంబర్ 04 : ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, వేగవంతమైన,పారదర్శకమైన సేవలందించడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ దివ్యజ్యోతి అన్నారు.మీసేవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మీసేవ ఆపరేటర్లు,రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధివ్యజ్యోతి మాట్లాడుతూ.. డిజిటల్ సాంకేతికత ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా, వేగంగా అందించడంలో మీసేవ విశేష సేవలందిస్తోందన్నారు. డిజిటల్ తెలంగాణ నిర్మాణంలో మీసేవ కీలక భాగస్వామిగా నిలుస్తోందని పేర్కొంటూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మీసేవనిర్వాహకులు గడ్డం జితేందర్, కూర రవికుమార్, లగిశెట్టి శ్రీనివాస్, మీసం నరేష్, నెవూరి మల్లేశం, సతీష్, ఆదిత్య, నర్సయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన ఆన్‌లైన్ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దివ్యజ్యోతి, నాయబ్ తహసీల్దార్ వేణు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ్, సాహితీ, గ్రామ పాలన అధికారులు, తహసీల్దార్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 77 కోట్లతో పెద్దపల్లి పట్టణం అభివృద్ధి

-రూ. 7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అభివృద్ధికి అందరూ సహకరించాలి
-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణాల అభివృద్ధి
-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు



చురకలు (పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి) కమాన్ పూర్ నవంబర్ 4 : పెద్దపల్లి పట్టణంలోని 5వ వార్డులో రూ. 3.85 కోట్లతో, 9వ వార్డులో 2.45 కోట్లతో, 10వ వార్డులో రూ.3.24 కోట్లతో మరియు 11వ వార్డుల్లో 2.93 కోట్ల యూ.ఐ.డి.ఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలో రూ.62.23 కోట్ల యూ.డి.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని వాటితో పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని అన్నారు. పట్టణంలో గత సంవత్సరం టీ.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా రూ. 35 కోట్లు మంజూరు చేసి పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అలాగే డి.ఏం.ఎఫ్.టి నిధుల ద్వారా రూ.15 కోట్లు మంజూరు చేసుకుని శరవేగంగా పలు వార్డుల్లో అభివృద్ధి చేశామని పెద్దపల్లి పట్టణంలో రూ. 7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నామని నిధులు కూడా మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని రోడ్ల మరియు డ్రైనేజీల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సూచనలు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, డబల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు మరియు అనేక రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రజలందరూ గమనించాలి అని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు, అభివృద్ధి పనులు అవసరం ఉన్నా ప్రజా ప్రతినిధులను మరియు అధికారులను సంప్రదించాలని వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు మరియు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు

-వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్



చురకలు ప్రతినిధి మంథని,నవంబర్ 4 : ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, జబ్బు వచ్చాక ఆస్పత్రి చుట్టూ తిరిగేకంటే, రాకముందే నడకతో అడ్డుకోవడం తెలివైన పని అని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం మంథని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ క్యాంప్ ను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో కూడా షుగర్, బీపీ, ఒబేసిటీ పెరుగుతోందని, దీనికి ప్రధాన కారణం నడక లేకపోవడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. సన్ రైస్ హాస్పిటల్ వైద్యులు క్యాంప్ లో షుగర్, బీపీ, గుండె, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. దయాబెటిక్ స్క్రీనింగ్ లో డాక్టర్ రామని, క్యాంప్ మేనేజర్ కొత్తూరు రాజేందర్, కోఆర్డినేటర్ క్యాతం సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి, వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, కోశాధికారి తగరం రాజు, ముఖ్య సలహాదారులు కొమురోజు శ్రీనివాస్, కర్రు శ్రీనివాస్, రావికంటి మనోహర్, మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు చంద్రమోహన్, చిట్టిమల్ల సంతోష్, దొరగొర్ల రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీల ఏర్పాటు

- నవంబర్ 22న పెద్దపల్లిలో 50 ఏళ్ల స్వర్ణోత్సవ సదస్సు



చురకలు ప్రతినిధి మంథని,నవంబర్ 4 : మంథని మండలంలోని గ్రామ గ్రామాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్మాణం చేపడుతున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు కాసిపేట పోచయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 22-11-2026 రోజున పెద్దపల్లి జిల్లాలో జరిగే ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సంకల్ప సదస్సుకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని కమిటీ బాధ్యులు పిలుపునిచ్చారు. మంథని మండలంలోని దళితులు,ఎస్ఎస్సి,ఎస్ టీ,బీసీ, మైనార్టీలతో పాటు అన్ని కులాల ప్రజలను కలుపుకొని నూతన గ్రామ కమిటీలను,మండల యువక కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం దేశవ్యాప్తంగా 18రాష్ట్రాల్లో పనిచేస్తుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో యువతను చైతన్యవంతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.స్వర్ణోత్సవ సదస్సును విజయవంతం చేయడానికి మంథని మండలం నుండి పెద్ద సంఖ్యలో యువకులు,ప్రజలు హాజరు కావాలని ఆహ్వాన కమిటీ సభ్యులు తోకల మల్లేష్ కన్నూరి బాపు వడ్లూరి ఈశ్వరచారి కాసిపేట సాంబయ్యలు కోరారు.

హఫీజ్ యూసుఫ్ కుటుంబానికి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ పరామర్శ



కరీంనగర్, నవంబర్ 04 : ఎంఐఎం పార్టీ శాసనసభ్యులు మాజీ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించారు ఎంఐఎం పార్టీ సీనియర్ నాయకుడు శాసహాబ్ మొహల్లకు చెందిన హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ తల్లి అఫ్జలున్నిసా బేగం ఇటీవలే మరణించగా వారికుటుంబాన్ని పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట ఎంఐఎం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, ఫసియోద్దీన్ ఖలీద్, అహ్మద్ మొహియుద్దీన్ బాబు జానీ, అబ్దుల్ గఫ్ఫార్, మెరాజోద్దీన్, అబ్దుల్లాఖాన్, షాకిర్ నహ్ది, ఖమరొద్దీన్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన చిన్నారులకు జీఎం అభినందన



చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి)కమాన్‌పూర్ నవంబర్ 4 : రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన గడ్డం గాయత్రి, అనిరుధ్ రెడ్డిని ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్, అనితా లలిత్ కుమార్ దంపతులు ఆత్మీయంగా అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో చిన్నారులను పతాకావిష్కరణలో భాగస్వాములను చేసి ప్రత్యేకంగా అభినందించారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గడ్డం రమేష్ కుమార్తె గాయత్రి, ఆర్‌జీ-1 ఉద్యోగి శ్రీనివాసరెడ్డి కుమారుడు అనిరుధ్ రెడ్డి ప్రతిరోజూ ఇదే స్టేడియంలో సాధన చేస్తూ రాష్ట్ర స్థాయికి ఎదగడం అభినందనీయమని జీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ బాధ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారులకు భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, ప్రతిభావంతులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

ఎఫ్‌ఆర్‌ఎస్ మాడ్యూల్‌పై ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్



చురకలు ప్రతినిధి,నిర్మల్, నవంబర్, 04 : నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ క్రమంలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ నూతన మాడ్యూల్ వినియోగం, దాని పనితీరు మరియు ఉపయోగాలపై పోలీస్ సిబ్బందికి ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనసమూహాలు, బహిరంగ ప్రదేశాల్లో అనుమానిత వ్యక్తులను ముఖ గుర్తింపు సాంకేతికత ద్వారా గుర్తించే విధానం గురించి వివరించారు. నేర నియంత్రణ, నేర పరిశోధనలో ఈ సాంకేతికతను చట్టబద్ధమైన విధానాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎన్‌ఏఎఫ్‌ఐఎస్ ద్వారా వేలిముద్రల ఆధారంగా వ్యక్తులను గుర్తించే విధానం, నేర పరిశోధనలో దాని ప్రాధాన్యత, వినియోగంపై సిబ్బందికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఫింగర్ ప్రింట్ యూనిట్ నిర్మల్, డీసీఆర్బీ మరియు ఐటీ కోర్ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

అధికారులపై ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి) కమాన్‌పూర్ నవంబర్ 4 : దసరా ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు తగిన ప్రోటోకాల్ పాటించకుండా, అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడంపై విచారణ జరిపించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు పర్స విజయ్‌కుమార్ జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కోరారు. రామగుండం కార్పొరేషన్, పెద్దపల్లి మున్సిపల్ అధికారుల తీరుపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్ గెజిట్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, మళ్లీ అదే పరిస్థితి నెలకొందని ఫిర్యాదులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి

-బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనారిటీ గురుకులాల అంకురార్పణ జరిగింది
-సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీలో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్



మానకొండూర్, నవంబర్ 04 : తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మానకొండూర్ ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2026 గైడ్స్ ను, ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. 8,9, 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ అందజేశారు. సిరిసిల్ల, గంభీరావుపేట, వేములవాడ ఎంఐఎం పార్టీ ప్రతినిధులకు, ఆయా ప్రాంతాల్లో విద్యార్థులకు పంపిణీ చేసేందుకు గైడ్స్ అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల, బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పదవ తరగతి వార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 26 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం పార్టీ తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం, ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో కలిసికట్టుగా అనేకమైనటువంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం దారుస్సలాం ఏర్పాటు చేసి, ప్రజా సమస్యల ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి దారి చూపడం అభినందనీయమన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ చేస్తున్న ప్రజా సేవలను స్ఫూర్తిగా తీసుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో.. హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 20పాఠశాలలను స్థాపించి, 20వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత, చెడు వ్యసనాలను మాని, ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. సాలరే మిల్లత్ గైడ్స్ ను దివంగత సుల్తాన్ సలావుద్దీన్ నాడు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈవిద్యా ప్రణాళికను తయారు చేశారని ఆయన గొప్ప సంకల్పంతో నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా , ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, అబ్దుల్ గఫ్ఫార్, మెరాజోద్దీన్, అబ్దుల్లా ఖాన్, ఫసియుద్దీన్ ఖాలీద్, షాకిర్ నహ్దీ, సిరిసిల్ల నాయకులు పర్వేజ్, ముస్తఫా, ఇర్ఫాన్ ఖాన్, మానకొండూర్ మస్జిద్ మాజీ అధ్యక్షుడు సిరాజుద్దీన్ పాషా, ఖమరొద్దీన్ షబ్బీర్, ఎజాజ్ ఖురేషీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి



చురకలు ప్రతినిధి,నిర్మల్, నవంబర్, 04 : నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీస్ అధికారులు తక్షణమే స్పందించాలని, ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ బాధితులకు న్యాయం జరిగేలా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కుటుంబ సమస్యలకు సంబంధించి అందిన ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలతో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా తగిన సూచనలు చేశారు. భైంసాలోనే కౌన్సెలింగ్ సదుపాయం అందుబాటులో ఉండటంపై బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమాల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పరిష్కరించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే ఒక మంచి వేదిక అని తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుకు ప్రాధాన్యతనిస్తూ, సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఎంఐఎం పార్టీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త మునవర్ ఖాన్



-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

పెద్దపల్లి నవంబర్ 4 : గోదావరిఖనికి చెందిన ప్రముఖ హెడ్రిక్స్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ మునవర్ ఖాన్ అనే పారిశ్రామికవేత్త ఎంఐఎం పార్టీలో చేరారు. పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఐఎం పార్టీ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌ల చేతుల మీదుగా ఎంఐఎం పార్టీ కండువాను కప్పుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంఐఎం పార్టీ నీకు క్షేత్రస్థాయిలో బలోపేతంచేయడమే లక్ష్యంగా పనిచేస్తానని మనవర్ ఖాన్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో జామియా మస్జిద్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఐఎం పార్టీ పట్టణ కార్యాలయం దారుసలాం ను ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ లు ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఎంఐఎం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా ర్యాలీతో పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎంపార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు పార్టీ అభివృద్ధి కోసం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు అబ్దుల్ గఫార్, పెద్దపల్లి ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ అడ్వకేట్ ప్రధాన కార్యదర్శి కలీం, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, జాయింట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

వేలాదిమందిని గమ్యస్థానాలకు చేర్చే..

హుజురాబాద్ బస్టాండ్ పై వివక్ష ఏల?

-కరీంనగర్ - వరంగల్ బస్సులు హుజురాబాద్‌లో ఆపండి

-సామాజిక ఉద్యమ నేత వేల్పుల ప్రభాకర్



చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 4 : హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేలా వరంగల్ కరీంనగర్ మధ్య నడిచే ప్రతి ఆర్టీసీ బస్సును హుజురాబాద్ బస్టాండ్‌లో ఆపాలని సామాజిక ఉద్యమ నేత వేల్పుల ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, హుజురాబాద్ డీఎం దయాకర్ లకు ఆయన వినతిపత్రం అందజేశారు. నాన్‌స్టాప్, సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు హుజురాబాద్ మీదుగా వెళ్లకుండా పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ప్రతి బస్సు హుజురాబాద్ బస్టాండ్ కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ ప్రాంత ప్రయాణికులకు సంబంధించిన ఈ ముఖ్య విషయాన్ని, సమస్యను రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కరీంనగర్ వరంగల్ మధ్య ఉన్న హుజురాబాద్ వ్యాపార కేంద్రమని, 8 మండలాలకు హుజురాబాద్ కేంద్రంగా ఉందని, వేలాదిమంది ప్రయాణికులు హుజురాబాద్ మీదుగా ప్రయాణం చేస్తారని, ఇక్కడినుండి అన్ని రూట్లలో ప్రయాణికులు వెళ్తారని గుర్తు చేశారు. ఇటీవల కొన్ని బస్సులు కరీంనగర్ వరంగల్ మధ్య నాన్ స్టాప్‌గా వేశారని వాటిని సింగిల్ స్టాప్‌గా మార్చాలని, హుజరాబాద్‌లో స్టాప్ ఇవ్వాలని ఆయన కోరారు.జిల్లా ఏర్పాటు విషయంలో హుజరాబాద్కు అన్యాయం జరిగిందని, కానీ బస్సుల విషయంలోనూ అన్యాయం చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హైవే రోడ్డు పేరుతో హుజురాబాద్ పై వివక్ష చూపడం తగదని ఆయన అన్నారు. ఈ విషయంలో ఆర్టీసీ స్పందించకపోతే పెద్ద ఎత్తున ప్రయాణికులతో కలిసి ఉద్యమానికి శ్రీకారం చుడదామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మోర సతీష్, బి.కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా, అక్రమ మద్యం పట్టివేత

-ముగ్గురిపై కేసు నమోదు



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 04 : జమ్మికుంట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వీణవంక మండలంలో నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలపై కరీంనగర్ ప్రొహిబిషన్ ఎ ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ జి. దుర్గాభవాని తెలిపారు.చల్లూరు గ్రామానికి చెందిన బోడస్ సంపత్ వద్ద నుంచి 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అలాగే కనపర్తి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బోయిని రాజు, చిందం రాములపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడులలో సిబ్బంది రాజు, రాజేందర్, సతీష్, అక్షర పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌ను కలిసిన టీజేఎస్ నేత "ముక్కెర"



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 4 : తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్రంలోని పెండింగ్ సమస్యలతో పాటు అనేక స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించి వినతిపత్రం అందజేసింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను ప్రతినిధి బృందంలో సభ్యునిగా ఉన్న, సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర రాజు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్నినో ప్రభావం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, అలాగే విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు తగిన సహాయక చర్యలు అందించాలని విజ్ఞప్తి చేశామన్నారు. నిలిచిపోయిన సాగునీటి, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. టీజేఎస్ నేతలు లేవనెత్తిన విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, రాష్ట్రంలోని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారని ముక్కెర రాజు వివరించారు.

ఘనంగా వాసవి క్లబ్ సేవా పురస్కారాల ప్రదానోత్సవం

- నిరుపేదలకు అండగా వాసవి క్లబ్స్



చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 04 : వీణవంక మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీగణపతి గార్డెన్‌లో బుధవారం రామిడి వారి వాసవి క్లబ్ సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రీజియన్ చైర్మన్ వాసవీయన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవీయన్ దొడ్డ మోహన్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని నిరుపేదలకు, అవసరార్థులకు నిరంతరం సేవలు,సహాయ సహకారాలు అందిస్తున్న ఏకైక విశిష్ట సంస్థ వాసవి క్లబ్స్ అని కొనియాడారు.ఈ ఏడాది సమాజసేవలో విశేష కృషి చేసిన పలువురికి అవార్డులను ఘనంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అబ్సర్వర్ వాసవీయన్ జైన అర్చన రాజ్, ఐఈసి అధికారులు వాసవీయన్ పవిత్రం శ్రీనివాస్, వాసవీయన్ కలికోట శ్రీనివాస్, వాసవీయన్ ఇల్లెందుల కిషోర్ కుమార్, ప్రోగ్రాం చైర్మన్ వాసవీయన్ గంప సురేందర్, జోన్ చైర్మన్లు వాసవీయన్ చిట్టుమల్ల హరిబాబు, వాసవీయన్ అయితు రమేష్, వాసవీయన్ స్వామిశెట్టి అఖిలాండం,వాసవీయన్ పాలవరపు శ్రీనివాస్, రీజియన్ సెక్రెటరీ గుండా కేదారీ, రీజియన్ పరిధిలోని క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాజారాంపల్లెలో ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి



చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 04 : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లె లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ రెస్టారెంట్‌ను రాష్ట్ర సంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వ్యాపార రంగం లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పలువురు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రాజేశం గుట్ట ఫిల్టర్ బెడ్ పై పర్యవేక్షణ లోపం

-జగిత్యాల వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 : జగిత్యాల పట్టణానికి తాగునీరు అందించే రాజేశం గుట్ట ఫిల్టర్ బెడ్ లో మోటార్ మరమ్మతులు నాలుగు రోజులుగా పెండింగ్ లో ఉండటంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మునీరోద్దీన్ మున్నా ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఫిల్టర్ బెడ్ ను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ వద్ద కమిషనర్, డీఈ, ఏఈ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని,మోటార్ల పనితీరు,సాంకేతిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు.కీలకమైన నీటి సరఫరా వ్యవస్థను కాంట్రాక్ట్ సిబ్బందిపై వదిలేయడం సరికాదని,ఏఈ లేదా వర్క్ ఇన్ స్పెక్టర్ స్థాయి పర్యవేక్షణ తప్పనిసరి అని అన్నారు.నీటి సరఫరాలో నిర్లక్ష్యం వల్ల పాలకవర్గంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని,వెంటనే మరమ్మతులు పూర్తి చేసి సరఫరా పునరుద్ధరించాలని చైర్మన్,కమిషనర్‌ను కోరారు.

టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా నేత రవీందర్‌రావుకు పరామర్శ



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 : అనారోగ్యంతో చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు ను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు పరామర్శించారు. బుధవారం వారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రవీందర్ రావు ఆరోగ్య సమస్యలతో గత నెల రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించిన వారిలో ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, రాగం రమేశ్, సహాయ కార్యదర్శి అనంతుల కాంతారావు, కోశాధికారి మేన్నేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యుడు గోపాటి నరేందర్ రావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జయపాల్, నాయకులు తిరునగరి శ్రీనివాస్, ఎం. నర్సయ్య తదితరులున్నారు.

హుజూరాబాద్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 4 : హుజూరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సొల్లు సునీత ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించగా,మొత్తం 54 మందికి వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు,సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు,కొలిపాక శంకర్,మెప్మా సిబ్బంది, సీఎల్ఆర్పీ కె. స్వరూప, ఆర్పీ జి. భాగ్యలక్ష్మి మరియు అంగన్‌వాడీ శిక్షకురాలు కె. అరుణ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులను స్థానికులు ప్రశంసించారు.

గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం

-నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 4 : గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో దరావత్ ప్రభాకర్ సునీత దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ప్రారంభించి దంపతులకు చీరను కానుక అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యతగా గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న నిరుపేదలకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. స్థానిక నాయకులు షేర్‌వాల్ టెక్నాలజీ, సిమెంట్ బ్రిక్స్‌తో తక్కువ బడ్జెట్‌లో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.జగిత్యాల నియోజకవర్గం లో గుడిసెల్లో నివసిస్తున్న వారికి, నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు అధికారులు తమ పరిధిలోని అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికయ్యేలా సహకరించాలని కోరారు. సామాజిక న్యాయం దిశగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో సుమారు 4,520 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టామని మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇటీవల కోటి రూపాయలకు పైగా నిధులతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత రమేష్,ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శేఖర్ రెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, మోహన్ ప్రసాద్, ఉపసర్పంచ్ అల్లెపు నరసయ్య, మాజీ సర్పంచులు అనుపురం శ్రీనివాస్, మోహన్ రావు, వీఎస్ఎస్ చైర్మన్ ప్రణయ్, బావురావు, మండల సర్పంచులు,ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలి

-చెరువుల (వెట్‌ల్యాండ్స్) సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
-జిల్లాలో 157 వెట్‌ల్యాండ్స్ గుర్తింపు.. హద్దులు, విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ వివరాలతో మ్యాపింగ్‌కు కలెక్టర్ ఆదేశాలు
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, నవంబర్ 04 : జిల్లాలో అటవీ భూముల ఆక్రమణలను అరికట్టి, అటవీ సంపదతో పాటు వన్యప్రాణులను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అటవీ భూములను సంరక్షించడంతో పాటు చెరువులు (వెట్‌ల్యాండ్స్) పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం అటవీ భూములు, వన్యప్రాణుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నియామకం తదితర అంశాలపై కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ భూముల ఆక్రమణలు, భూముల సరిహద్దుల గుర్తింపు, ఫారెస్ట్, రెవెన్యూ శాఖల రికార్డుల పరిశీలన, సిట్ నియామకం తదితర అంశాలపై చర్చించారు.అటవీ భూములు, పట్టా భూములు,ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి భూముల హద్దులను నిర్ధారించాలని ఆదేశించారు.అటవీ భూములను ఆక్రమించే వారిపై, వన్యప్రాణులను వేటాడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అటవీ భూములను కబ్జాల నుంచి కాపాడటంతో పాటు ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటాలని సూచించారు. రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు అటవీ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని తెలిపారు.

157 వెట్‌ల్యాండ్స్ గుర్తింపు

చెరువులు, నీటి వనరులు ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు వెట్‌ల్యాండ్స్ ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 157 వెట్‌ల్యాండ్స్‌ను గుర్తించినట్లు వెల్లడించారు.వీటి హద్దులు, పూర్తి విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ వివరాలను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే చేసి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. వెట్‌ల్యాండ్స్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను అటవీ శాఖకు పంపించాలని తెలిపారు. చెరువులను సంరక్షించడం వల్ల స్థానిక, వలస పక్షులకు, వన్యప్రాణులకు ఆవాసాలు లభిస్తాయని, పర్యావరణ సమతుల్యత మెరుగుపడటంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో చెరువుల ఆక్రమణలను నివారించడంతో పాటు మొక్కల పెంపకం, చేపల అభివృద్ధికి ఈ చర్యలు ఉపయోగపడతాయని వివరించారు.

అటవీ శాఖతో సమన్వయంగా పనిచేస్తాం

అటవీ భూముల్లో మొక్కలు నాటడం, ఇతర కార్యక్రమాలు నిర్వహించే సమయంలో పోలీస్ శాఖకు ముందస్తు సమాచారం అందించాలని ఎస్పీ మహేష్ బి. గితె సూచించారు. అటవీ భూముల ఆక్రమణలు, ఇతర అక్రమ కార్యకలాపాల విషయంలో అటవీ శాఖతో కలిసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ఆర్డీఓ కేఎన్‌బీ కుమారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, ఎఫ్ఆర్ఓలు నాగేశ్వర్ రావు, శీతల్, మున్సిపల్ కమిషనర్లు లోకేష్, ఖదీర్ పాషా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన సేవలందించాలి



-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

చురకలు విలేకరి, ముల్లాపూర్, నవంబర్ 4 : కేసుల దర్యాప్తు వేగవంతం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని పలు రికార్డులతో పాటు కేసుల పురోగతిని పరిశీలించి, నిబంధన ప్రకారం కేసులను త్వరితగతిని పూర్తిచేయాలన్నారు. అలాగే రౌడీషీటర్లు, పాత నేరస్తుల వివరాలు పరిశీలించి వారి కదలికలపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మాదకద్రవ్యాల నిరోధనకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకొని కఠిన తరంగా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎ. అనిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం..అపార నష్టం...



-ఆరబెట్టిన ధాన్యం, మక్కలపై వర్షం ప్రభావం
-కాపాడుకునేందుకు రైతుల తప్పని అవస్థలు

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ,నవంబర్ (04) : ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారుతున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కోజన్‌కొత్తూర్, వేములకుర్తి ,కేశాపూర్, ఎర్దండి, ములరాంపూర్, బర్దిపూర్ తదితర గ్రామాల్లో అకస్మాత్తుగా కురిసిన వర్షం రైతులను ఉక్కిరిబిక్కిరి చేసింది.పంట కోతలు పూర్తిచేసిన రైతులు ధాన్యం,మక్కలను ఆరబెట్టుకునేందుకు కల్లాలు, రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో ఆరబోసుకున్నారు. అయితే అనూహ్యంగా వాతావరణం మారి వర్షం కురవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆరబెట్టిన ధాన్యం, మక్కలు తడిసిపోకుండా ఉండేందుకు రైతులు హుటాహుటిన కవర్లు తీసుకొచ్చి కప్పే ప్రయత్నం చేశారు. కొందరు రైతులు కుటుంబ సభ్యుల సహకారంతో వర్షంలోనే ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా అవస్థలు పడ్డారు.ఇప్పటికే పెట్టుబడులు, సాగునీటి సమస్యలు, కూలీల ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు అకాల వర్షం మరో సమస్యగా మారింది. తడిసిన ధాన్యం, మక్కల నాణ్యత దెబ్బతినడంతో పాటు కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను విక్రయించేందుకు సిద్ధం చేసుకున్న తరుణంలో వర్షం రూపంలో ప్రకృతి ఆటంకం కలిగించడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.ప్రకృతి ఎప్పుడు ఎలా మారుతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు తమ పంటను కాపాడుకునేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సి వస్తోంది. ప్రభుత్వం,వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు అందిస్తూ, తడిసిన వరిధాన్యం,మక్కల కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

